క్లుప్తంగా

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



ములుగు రూరల్: రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని అన్నపల్లి శివారులో రైతులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన చట్టం, పురుగు మందుల చట్టం, సాగు నీరుకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్, రాచర్ల రాజ్‌కుమార్, డీఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే



వాజేడు: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. శనివారం సర్వేను ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు పరిశీలించారు. సర్వేను గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది చేస్తున్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఏటూరునాగారం: ఏటూరునాగారంలోని గిరిజన భవన్‌లో ఈనెల 22, 23వ తేదీల్లో నిర్వహించే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు సభలకు హాజరై ఐక్యత చాటాలన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీలు తమ హక్కులు, చట్టాల అమలు కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, నాయకులు ఎట్టి రాజబాబు, కాపుల సమ్మయ్య, సోలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

కాటారం: రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2024లో భాగంగా జిల్లా స్థాయి షటిల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఆదర్శ్‌నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు మేరుగు వరుణ్, చినాల కార్తికేయరెడ్డిలను మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాలనీ షటిల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షటిల్ క్రీడాకారులు ఆత్మకూరి కుమార్, రమేశ్‌నాయక్, కుమ్మరి అశోక్, గడ్డం కొంరయ్య, ఊదరి లక్ష్మణ్, పున్నం రమేష్, ఓలపు శ్రీనివాస్, మారుపాక రాజేంద్రప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



రేగొండ: మాదిగల మహాగర్జన వాల్ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొముురయ్య మండల కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 19న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల మహాగర్జన సభకు 58 దళిత కులాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లాకార్జున్, నాయకులు రవికుమార్, సదన్ కుమార్, దాట్ల భద్రయ్య పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

కాటారం: మండలంలోని మేడిపల్లిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు వ్యాధులతో బాధపడుతున్న పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి దీరజ్ మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు పాడిపశువుల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఆడదూడల సంతతి పెంపొందించే వీర్యం అందుబాటులో ఉందని గేదేలు, ఆవులకు కృత్రిమ గర్భాధారణ ద్వారా ఆడ దూడలకు జన్మనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాఘవ, వీఏ రాజశేఖర్, గోపాలమిత్ర శ్రీనివాస్, పోశాలు, నజీమ, పాడి రైతులు పాల్గొన్నారు.

పరామర్శ

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన నానవేని కనకలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను యాదవ సంఘం మండల అధ్యక్షుడు మాదం కొమురయ్య శనివారం పరామర్శించారు. సభ్యులు పోతనవేని ఐలయ్య, తోడేటి కుమార్, దాసరి కుమార్, కుర్రె మల్లయ్య ఉన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: రామానుజం చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



నర్సాపూర్ పాఠశాలలో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ములుగు: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ములుగు: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. గణిత శాస్త్ర పరిశోధనల్లో కీలకభూమిక పోషించిన వ్యక్తి రామానుజన్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శంకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కవిత, అధ్యాపకులు డాక్టర్ సరిత, డాక్టర్ జగదీశ్, తేజోలత, శ్రీను, మౌలానా, అనిత, నవీన్, లక్ష్మి, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర పాఠశాలలో..

జిల్లాకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శిరుప సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. రామానుజన్ చిత్రాన్ని పాఠశాలలో ముగ్గుల రూపంగా వేశారు. రామానుజన్ సంఖ్య అయిన 1729 ఆకారంలో విద్యార్థుల కూర్చున్న విధానం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట చంద్రమౌళి, ఎండీ.జాఫర్ అలీ, ఎండీ.హమీద్, గాని సతీష్, బైకాని రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బానోతు బాలాజీ ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయ విభాగం నిర్వహించిన గణిత దినోత్సవ వేడుకలను ఎంఈఓ పొదెం మేనక ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థి కత్రి గౌరీశంకర్ మట్టితో రూపొందించిన శ్రీనివాస రామానుజన్ విగ్రహాన్ని ఎంఈఓ ఆవిష్కరించారు. విద్యార్థులకు స్పీచ్, వ్యాసరచన, రంగోళి, మ్యాథమెటిక్స్ ఎగ్జిబీట్స్, పాటలు తదితర విభాగాలలో పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఎర్రం సుమతి, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య, దోమెడ హెచ్ఎం రాంరెడ్డి, కట్టిగూడెం ఉపాధ్యాయుడు గాంధీ పాల్గొన్నారు.



రాజుపేటలో మట్టితో రూపొందించిన శ్రీనివాస రామానుజన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ మేనక

నర్సింహాసాగర్‌లో..

మండలంలోని నర్సింహాసాగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొమరం నాగబూషణం, ఉపాధ్యాయులు సుధాకర్, సమ్మయ్య, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఏళ్ల మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. మండల కేంద్రంలోని వేద వ్యాస ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పోశాల వీరమల్లు విద్యార్థులకు గణిత దినోత్సవం గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వేద వ్యాస స్కూల్ డైరెక్టర్లు సూర్యప్రకాశ్‌రెడ్డి, రాజయ్య, నర్సాపూర్ జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం బద్దం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, కవిత, విమల, సాంబయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని ఊరట్టంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. శ్రీరామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులకు ఉపాధ్యాయులు ముగ్గులు, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. గణిత ప్రదర్శలు చేశారు. గణిత ఉపాధ్యాయుడు సమ్మయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం శాస్త్రంలో ప్రావీణ్యం సాధించాలన్నారు. గణితంలో ప్రతిభ చూపే విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీజీ హెచ్ఎం కల్తి శ్రీనివాస్, స్టాఫ్ సెక్రటరీ రాజయ్య, డిప్యూటీ మ్యాట్రిన్ రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మంగపేట: రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



వెంకటాపురం(ఎం): మ్యాథ్స్ డే ఆకారంలో వేదవ్యాస విద్యార్థులు



ములుగు: 1729 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

త్రైత భగవద్గీత గ్రంథాల పంపిణీ



గ్రంథాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

ములుగు రూరల్: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మండలంలోని రాంచంద్రాపురంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రజిత, వీరస్వామి, సారమ్మ, లలిత, సుష్మ, స్వరూప, రేఖలు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి



డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వాజేడు: రహదారి విస్తరణలో నష్టం జరిగిన పేద వారికి న్యాయం చేయాలని కోరుతూ.. డీటీ రాహుల్‌చంద్ర వర్మకు సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలి కృష్ణ బాబు, జెజ్జరి దామోదర్, కారం నాగేశ్వరావులు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. మండల పరిధిలోని జగన్నాథపురం నుంచి చెరుకూరు గ్రామం వరకు రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రహదారికి ఇరువైపులా సమానంగా కొలతలు వేసి చెట్లు, దుకాణాలు, పొదలు, ఇళ్లు తొలగించాలని అన్నారు. కాని అందుకు విరుద్ధంగా పేదలు ఉన్న వైపున ఎక్కువ స్థలాన్ని చదును చేసి తీసుకుంటూ ఉన్నత వర్గాలు, బడా బాబులు ఉన్న వైపున తక్కువ స్థలాన్ని శుభ్రం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో సమ న్యాయం చేయకుండా పేదలకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. అలాగే దుకాణాలు, నివాసాలు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సర్వే చేసి భూమిని అప్పగిస్తాం..



దీక్షను విరమింపజేస్తున్న తహసీల్దార్ లక్ష్మిరాజయ్య

● తహసీల్దార్ లక్ష్మిరాజయ్య

వెంకటాపురం(కె): సర్వే నంబర్ 27లోని భూములను జనవరి 2న సర్వే చేసి భూమిని ఆదివాసీలకు అప్పగిస్తామని తహసీల్దార్ లక్ష్మిరాజయ్య హామీ ఇచ్చారు. సర్వే నెంబర్27లో 30 సవత్సరాలుగా సాగు చేసుకుంటున్న కొమురం భీం కాలనీ వాసులు తమకు హక్కుల కల్పించాలని గోండ్వానా సక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట రీలే నిరాహార దీక్ష చేస్తున్నారు. కాగా తహసీల్దార్ శనివారం దీక్షా శిబిరం వద్దకు సర్వే చేసి భూమిని అప్పగిస్తానని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు. అనంతరం జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సాయి మాట్లాడుతూ.. 5వ షెడ్యూల్‌లో ప్రభుత్వ భూములపై ఆదివాసీలకే హక్కులు ఉంటాయన్నారు. దీక్ష విరమణకు మద్దతుగా ఏఎస్ఎస్ రాష్ట్ర అధక్షుడు కొర్స నర్సిమూర్తి, ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌తో ఉన్నారు.

బాలికలు లక్ష్యాన్ని చేరుకోవాలి

● జిల్లా మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి

వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బాలుల, మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ.. ఆడపిల్లను బతకనిస్తే అమ్మను గౌరవించినట్లేనని అన్నారు. బాలికలు స్వేచ్ఛగా ఎదుగుతూ క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్ రిచ్ వర్కర్ స్వర్ణలత, లిటరసీ శిరీష, భరోసా సిబ్బంది స్వర్ణలత, తిరుమల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వర్ అహ్మద్, అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజన, సబిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రమాదేవి

కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి



మల్లంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు



ఏటూరునాగారం: అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లాలోని పలు మండలాల్లో పలు పార్టీల నాయకులు శనివారం అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. వెంటనే ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



వెంకటాపురం(కె): అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

వెంకటాపురం(కె): వాజేడు, వెంకటాపురం(కె) మండలాల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమావేశం మండల కేంద్రంలోని రోడ్లు, భవనాలు అతిథి గృహం ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సారయ్య, రామ్మూర్తి, సుందర్ రావు, చారి, వెంకన్న తదితరులు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

● సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి రాజు

వెంకటాపురం(ఎం): ప్రతీ నెల విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు సమీక్షిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి హర్షం రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సుమారు 100 రకాల ఆహార పదార్థాలు ఇంటివద్ద తయారు చేసుకొని తీసుకరాగా పాఠశాలలో ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఉపాధ్యాయులు గొల్లపల్లి సాంబయ్య, జనగాం బాబురావు, చెన్న కేశవరావు, సంధ్యారాణి, ఫిరోజ్, కిరణ్, వేణు, కిషోర్, మహేష్, ప్రవంతి, అంబేడ్కర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించాలి

విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెల రెండుసార్లు పాఠశాలను సందర్శించాలని జవహర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాజుల అశోక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని జవహర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్ఎం అశోక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. పాఠశాలలో పిల్లలు చదువుతున్న తీరును, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని తల్లిదండ్రులు పాఠశాలను సందర్శిస్తేనే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సునంద, తల్లిదండ్రులు రాజు, తిరుపతి, కృష్ణ, సరిత, మమత, విజేందర్, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, వనజ, సుగుణ దేవి, వెంకటలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(ఎం): ఆహార పదార్థాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు



గోవిందరావుపేట: వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



వెంకటాపురం(ఎం): భోజనం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ధ్యానంతో మానసిక ప్రశాంతత

కాటారం: ధ్యానం, యోగాతో మానసిక ప్రశాంతత నెలకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కాటారం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ మెడిటేషన్ చేసి యోగా, ధ్యానం ప్రాముఖ్యతపై వారికి వివరించారు. విద్యార్థులు ప్రతీ రోజు యోగా తరగతులకు హాజరై ఏకాగ్రత పెంపొందించుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం వల్ల శరీరం, మనస్సుకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

● సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్

ములుగు రూరల్: అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజనశాఖ అభివృద్ధి నిధుల నుంచి పోడు భూముల సాగుకు బోర్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. సమీప అటవీ ప్రాంతంలో చెక్‌డ్యాంలు నిర్మించి సాగు నీరు అందించాలని అన్నారు. ములుగు నుంచి రంగాయచెరువుకు వెళ్తున్న దేవాదుల పైప్‌లైన్ పత్తిపల్లి వద్ద వాటర్ పాయింట్ ఏర్పాటు చేసి నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ్జద్‌పాషా, ముత్యాల రాజు, మద్రి స్వామి, చిందం మహేందర్, లక్ష్మీనారాయణ, సుభద్ర, ధన్సింగ్, జితేందర్, రవి, సమ్మయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీందర్

బియ్యం అందజేత

కన్నాయిగూడెం: మండలంలోని దేవాదుల గ్రామానికి చెందిన చిలుముల లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో నాయకులు శనివారం పరామర్శించి బియ్యం, వంట సరుకులు అందజేశారు. మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, సుమణ్, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం బైరేశ్, జాడి నరేష్, బొల్లె సమ్మయ్య తదితరుల పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు